## 1983 ఉగాది కథానికల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథ!

రాత్రి పది గంటలు.

సృష్టికి ప్రతిసృష్టి జరగడానికి ఇంకా కొన్ని నిమిషాలే వుంది.

జెనెటిక్ ఇంజినీరింగ్ లాబొరేటరీలో ప్రొఫెసర్ వేదవ్యాస్ తన పరిశోధన తాలూకు ఆఖరి ట్రయల్స్ చేస్తున్నాడు. లాబ్ నంబర్ 8'లో రహస్యంగా జరుగుతున్న ఆయన పరిశోధన ఆఖరి ఘట్టం దాదాపు పూర్తయింది.

జీన్ మానిప్యులేషన్ (జీవి లక్షణాలని మార్చడం). క్లోనింగ్ (తనని పోలిన జీవిని సృష్టించుకోడం) — వీటన్నింటికన్నా అద్భుతమైన పరిశోధన ఇది. దీని ఫలితం కూడా అద్భుతంగానే వుంటుంది.

ఎదురుగా ఉన్న టి. వి. తెర వైపు చూశాడు. తను సృష్టించబోయే జీవి తాలూకు ఆకృతి కనిపించింది. నూటికి నూరుపాళ్ళు అనుకున్నట్టుగానే వచ్చింది. తృప్తిపడ్డాడు. కాని కంటితో చూసి ఇది సరిగ్గావుంది అనుకోడానికి ఇది పెయింటింగ్ కాదు. కంటి చూపుకు అందని చిన్న చిన్న విశేషాలు ఎన్నో వున్నాయి.

"ఓ కె. డేటా ప్లీజ్ (సరే. వివరాలు కావాలి)" కంప్యూటర్ తెర క్రింద వున్న టైపు మిషన్‌లాంటి మాన్యువల్ డేటా ఇన్‌పుట్‌తో టైపుచేశాడు. అంటే కంప్యూటర్ని అడిగాడు. ఆయన ప్రశ్న తెరమీద కనిపించింది.

"వెయిట్ ఆన్ (వేచి చూడండి)" అన్న కంప్యూటర్ సమాధానం ఆ ప్రశ్నకింద కనిపించింది.

వేదవ్యాస్ ఆతృతగా ఎదురు చూస్తున్నాడు. క్షణంలో వందలాది అంకెలు ఆ తెరమీద కనిపించాయి. ఇంకొకరికైతే ఆ అంకెల్ని చూస్తే పిచ్చెక్కిపోతుంది. కాని క్రెడిట్, డెబిట్‌లని అకౌంటెంట్, ఈక్వేషన్లని సైంటిస్ట్ ఎంత ఉత్కంఠతో ఉత్సాహంతో చూస్తారో అదే ఉత్కంఠతో ఆ అంకెల్ని పరిశీలించడం మొదలెట్టాడు వేదవ్యాస్.

ఫిజికల్ డైమన్షన్స్ (ఆకృతి వివరాలు)

తల ఆకృతి. నుదురు పొడవు. వెడల్పు. కళ్ళమధ్య దూరం. కంటి ఆకృతి ముక్కు. నోరు. గడ్డం. చెంపలు. మెడ.... ఇలా శరీరానికి సంబంధించిన అనేక కొలతల్ని కంప్యూటర్ చూపించింది. తన పక్కనే టెస్ట్ బెడ్‌మీద వున్న పాపకి, తన ప్రయోగశాలలోని బయోక్రియేటర్ లోపలమూసలో తయారవుతున్న జీవికి ఏమీ తేడాలేదు.

మళ్ళా ఒకసారి టి. వి. ఆన్ చేశాడు మూసలో తయారవుతున్న ఆకృతి కనిపించింది.

టెస్ట్ బెడ్‌మీదవున్న ఆ పాపనిచూశాడు. అది అతన్ని చూసి బోసిగా నవ్వింది. పాపని కదలకుండా పడుకోబెట్టాడు. ఆ తర్వాత బయోకాలిబ్రేటర్ స్కానర్ ఆన్ చేశాడు. టార్చ్‌లైట్‌లా వున్న ఆ స్కానర్ని పాపమీద ఫోకస్ చేసి పాప శరీరంలోని ప్రతి అంగుళాన్ని కవర్ చేసేలా పాప చుట్టూ తిప్పాడు. ఆ స్కానర్ నించి కొలతల్ని తీసుకున్న కంప్యూటర్ ఆ కొలతల్ని మూస తయారుచేసే యంత్రానికి అందిస్తుంది. ఆ కొలతల ప్రకారం మూసని నిర్మిస్తుంది ఆటోమేటిక్ బయోమోల్డింగ్ యూనిట్ పాపని స్కాన్ చెయ్యడం అయిపోయింది.




మళ్ళా ఓసారి కొలతల్ని చూశాడు.

ఓ. కె.

పాప రూపానికి మూస పొయ్యడం అయిపోయింది. అయితే ఆ మూసలోని జీవి కూడా పాపకి మూసపోసినట్టు ఉండాలంటే పాప జెనెటిక్ లక్షణాల్ని ఆ కొత్త జీవిలో ప్రవేశపెట్టాలి. ఆ తర్వాత అంకం అదే.

దానికి పూనుకున్నాడు. అరగంటలో రంగం సిద్ధమయింది. ట్యూబులు వైర్ల మధ్య పాప చూడ్డానికి భయంకరంగా ఉంది.

బయో మెడికల్ కంప్యూటర్ తనపని తాను చేసుకుపోతోంది. థైరాయిడ్ పరిమాణం, క్రోమోజోమ్‌లక్షణాలు, హార్మోనుల విడుదల - వీటి కొలతలు తీసుకుంటోంది కంప్యూటర్. ఆ పక్కనే వేరువేరు జాడీల్లో ఉన్న రసాయనిక ద్రవాల్ని తగుపాళ్ళలో మూసలో పడేలా క్రమబద్ధం చేస్తోంది. కంప్యూటర్ తెరమీద రిజల్ట్స్ చూసిన వేదవ్యాస్ తృప్తిపడ్డాడు. ఆ తర్వాత కార్యక్రమం ప్రాణం పొయ్యడం.

"వైటలైజర్" యూనిట్‌ని స్టార్ట్ చేశాడు అయిదు నిమిషాలైంది.


టి. వి. తెర ఆన్ చేశాడు.

మూసలోని పాప కాళ్ళు, చేతులు ఆడిస్తూ ఏడుస్తోంది. వేదవ్యాస్ ఆనందానికి మేర లేదు.

బయో కెమిస్ట్రీ ధ్యాసలో పడి ప్రేమ, పెళ్ళి, వీటిని పట్టించుకోకుండా పరిశోధనలో జీవితాన్ని గడిపేసిన అతనికి ఇంతవరకు పుత్రోత్సాహం అంటే ఎలా వుంటుందో తెలియదు అతను దాని గురించి ఆలోచించ లేదు. కాని ఇప్పుడు తను సృష్టించిన ఆ పాపను చూస్తే తను తండ్రి నయ్యానన్న భావన కలిగింది. అందరు తండ్రులకి ఇలాంటి భావనే కలుగుతుందా? పుట్టేపిల్లలు

# మనిషిలో మనిషి

వి. మోహన్ కుమార్



వాళ్ళ ప్రేమకి, అనుభవించిన ఆనందానికి ప్రతిబింబాలు అందరికీ. కాని తన పాప తన మేధాశక్తికి, ఇంతవరకు తను జరిపిన పరిశోధనకి ప్రతిబింబం. మామూలుగా పుట్టే పాపలు మనిషికి ప్రకృతి ప్రసాదించిన వరాలు. అయితే తను పరిశోధనశాలలో తయారుచేసిన ఈ పాప మనిషి ప్రకృతికి అందించబోతున్న కానుక. మామూలుగా పుట్టే పాపలమీద తల్లిదండ్రులకు ఏ కంట్రోలు వుండదు. పోషకాహారం, మందులు— వీటి సహాయంతో పాపని ఆరోగ్యంగా పెంచవచ్చు. అంతే. అంతకి మించి ఏం చెయ్యలేరు.

ఆ పాప రంగు, పొడుగు, ఆకృతి, ప్రవర్తన, అభిరుచులు — వీటి విషయంలో తల్లిదండ్రులు చెయ్యగలిగింది ఏదీ లేదు. ఉన్న దాన్ని మెరుగుపరచగలరే కాని, తమకి కావలసిన దాన్ని ఇవ్వలేరు. వీటిని నిర్ణయించేవి ఆ పాప జెనెటిక్ లక్షణాలు. వాటి మీద తల్లిదండ్రులకి కంట్రోల్ లేదు. అందువల్ల తల్లిదండ్రులు పిల్లలతో సరిపెట్టుకుంటారే తప్ప వాళ్ళని అదుపు చెయ్యలేరు.

కాని, తను ప్రయోగశాలలో సృష్టించబోయే జీవి జెనెటిక్ లక్షణాల్ని నిర్ధారించగలడు. అంటే తనకి కావలసిన లక్షణాలున్న మనిషిని సృష్టించగలడు.

అతను కంప్యూటర్ వంక చూశాడు.

"వైటలైజేషన్ కంప్లీటెడ్ (ప్రాణం పొయ్యడం అయిపోయింది)" అన్న అక్షరాలు తెరమీద కనిపించాయి.

వెంటనే ఒక స్విచ్ నొక్కాడు.

బయో క్రియేటర్ తలుపు తెరుచుకుంది. మూస బయటికొచ్చింది. మూసలో పాప ఉయ్యాల్లో పడుకున్నట్టుగా పడుకుంది.

ఆ పాపని ఎత్తుకొన్నాడు. పాప కదలికకి ఒళ్ళు జలదరించింది. ఎంత చంపుకుందామనుకున్నా పాప కృత్రిమమైందన్న భావన పోవటంలేదు.

ఈ జీవి కృత్రిమమైంది ఎలా అవుతుంది? మామూలు మనిషి శరీరంలో వుండేవన్నీ ఈ జీవిలో వున్నాయి. మనిషి శరీరంలో వుండే రసాయనాలు, ధాతువులు అన్నీ దీంట్లోనూ వున్నాయి. అన్నిటినీ మించి ప్రాణం ఉంది. దీన్ని కృత్రిమమైంది అనడంకన్నా "సకిలీ పాప" అనడం సబబు.

అతను పాపవంక చూశాడు. అతన్ని చూసిన పాప బోసిగా నవ్వింది. అసలు పాపాయి నవ్వుకీ, ఈ నవ్వుకీ ఏమీ తేడా లేదు.

ఆతను ఆనందంతో పాపను ముద్దెట్టుకున్నాడు. కన్న తండ్రి ఆనందం, జాక్‌పాట్ కొట్టడం, లాటరీ సంపాదించడం లాంటిదైతే—ఇప్పుడు అతను పొందుతున్న ఆనందం కళాకారుడు తను సృష్టించిన కళాఖండాల్ని చూసుకుని పొందే సంతృప్తి లాంటిది.

తను అచ్చం జీవిని పోలిన జీవిని సృష్టించాడు. ఇక ఈ పాపను తిరిగి ధాతువులుగా, రసాయనాలుగా మార్చెయ్యాలి. దాంతో

తన పరిశోధనలో ఒక అధ్యాయం ముగుస్తుంది.

ఆ పాపని చూశాక ఆ పని చెయ్యడానికి మనస్కరించకపోయినా తొట్టిలో వేసినట్టుగా ఆ పాపని మూసలో పడుకోబెట్టాడు. డిస్ అసెంబ్లేటర్ (ముక్కలుగా విడగొట్టే సాధనం) ఎలక్ట్రోడ్‌ని ఆ పాప నుదుటికి తగిలించాడు. ఆ పాపకి స్పృహ తప్పింది. స్విచ్ నొక్కాడు. ఆ మూస యంత్రం లోపలికి వెళ్ళిపోయింది.

అరగంట గడిచింది.

ఆ పాప శరీరం ధాతువులు- రసాయనాలుగా విడిపోయింది.

అవి తిరిగి తమ తమ జాడీల్లోకి వెళ్ళిపోయాయి. మనిషిని పోలిన మనిషిని చేసే మొదటి అధ్యాయం విజయవంతంగా ముగిసింది.

ఇక రెండో అధ్యాయం - తనకు కావలసిన మనిషిని తయారుచెయ్యడం. అదే జరిగితే జెనెటిక్ ఇంజనీరింగ్‌లో విప్లవం వస్తుంది. సైంటిస్టులు. ఆర్టిస్టులు. క్రీడాకారులు - ఇలా ఎవర్ని కావాలంటే వాళ్ళని సృష్టించచ్చు. అసలు పాపను ఎత్తుకుని గది బయటకి తీసుకువచ్చాడు. గూర్ఖాని పిలిచి ఇచ్చేశాడు. గూర్ఖా ఆ పాపని పక్కనున్న గుడిసెలదగ్గరకెళ్ళి ఇచ్చేశాడు ఆ పరిశోధనశాలలో జరిగే పరిశోధన మంచికే అన్న నమ్మకం వాళ్ళకి ఉంది. అందువల్ల పరిశోధనల కోసం పిల్లల్ని నిర్భయంగా పంపుతారు వాళ్ళు.

రాత్రి పదకొండు అవుతోంది.

లాబ్ బయట వాతావరణం నిశ్శబ్దంగా ఉంది దట్టంగాఉన్న చెట్లమధ్య ఆ ప్రయోగశాలలో వుంటే బయట ఏం జరుగుతుందో తెలియదు. అంత రాత్రి నిర్మానుష్యంగా ఉన్న ఆ వాతావరణంలో దైనందిన జీవితానికి సంబంధం లేని పని చేస్తూ ఉంటే ఏదో వేరే ప్రపంచంలో ఉన్నట్టుగా ఉంది. అతను కంప్యూటర్ రూమ్‌లోంచి బైటకి వచ్చి తన గదిలోని ఎయిర్ కండిషనర్ని ఆపుచేసి టికీ తలుపు తెరిచాడు. కిటికీలోంచి వీచిన చల్లని గాలి అతన్ని బయటి ప్రపంచంతో అనుసంధానం చేసింది. వెన్నెల కిరణాలు కిటికీలోంచి గదిలోకి పడుతున్నాయి. దూరంగా రోడ్డుమీద కార్లు. బస్సులు వేగంగా పోతున్న శబ్దం అప్పుడప్పుడు వినిపిస్తూ. తన లాంటి కొద్దిమంది అంత రాత్రిపూట కూడా హడావుడిగా వున్నారని తెలియజేస్తోంది. అలసటగా అనిపించింది. తాను ఓ ఇద్దరు అసిస్టెంట్లని పెట్టుకోవలసింది. ప్రయోగ నిర్మాణానికి నిపుణుల సహాయం తీసుకున్నా ఆఖరి ఘట్టాల్ని తనే ఒంటరిగా చూస్తున్నాడు. కారణం-తన పరిశోధన వివరాలు బయటికి పొక్కితే ఈ ప్రయోగపు ప్రయోజనం తెలియనివాళ్ళు తనేదో సృష్టిని తల్లక్రిందులు చేస్తున్నానన్న అపోహతో దుష్ప్రచారంచేసి పరిశోధనని ఆపుచేయిస్తారన్న భయం. అంతెందుకు సాటి సైంటిస్టులే. అసూయతో ఏదో ప్రచారం లేవదీస్తారు.

రెండో ప్రయోగాన్ని రేపు చేద్దాం అనిపించింది. కుర్చీలో వాలి కళ్ళు మూసుకుని విశ్రాంతి తీసుకున్నాడు. కాసేపటికి కళ్ళు తెరవగానే అతనికి మొట్టమొదట కనిపించింది షోకేసులో బొమ్మ గదిలో అందంగా వుంటుందని ఆ బొమ్మని తెచ్చి పెట్టుకున్నాడు. జీవం వుట్టిపడే ఆ బొమ్మని చూస్తే అందమైన అమ్మాయి ఎదురుగా నించున్నట్టే వుంటుంది ఈ బొమ్మకి జీవం పోస్తే ఎలా వుంటుంది ?

ఆ ఆలోచన రాగానే వేదవ్యాస్ మనసు చలించింది పరిశోధన. శ్రమ. ఒత్తిడి – వీటిమధ్య నలిగిపోయిన శరీరానికి. మనసుకి ఆహ్లాదాన్ని. విశ్రాంతిని ఇచ్చే శక్తి జీవం పోసుకున్న ఈ బొమ్మని మించి ఎవరికుంటుంది ?

ఇంతవరకు తన జీవితంలో స్త్రీకి చోటివ్వలేదు. బాదరబందీ తన పరిశోధనకి అంతరాయం కలిగిస్తుందని భయపడ్డాడు. ఈ బొమ్మకి జీవం పోస్తే అది తనకి ఆనందాన్ని ఇస్తుంది. పరిశోధన. ఆనందం – పుణ్యం. పురుషార్థం కలిసొస్తాయి.

ఆ ఆలోచన రాగానే నరాలు జివ్వున లాగినట్టయింది.శరీరం కోరికతో మత్తెక్కిపోయింది. అతను లేచి ఆ బొమ్మ దగ్గరకెళ్ళాడు. మనసుచేసే తొందరని అణుచుకోలేక ఆ శిల్పాన్ని తాకాడు. ఒళ్ళు పులకరించింది. ఆ బొమ్మకే జీవం వుంటే ఆ స్పర్శ ఎలా వుంటుంది? ఆమెని దగ్గరకు తీసుకుంటే? ఆ లేత పెదవుల్ని.... ఆ అనుభవం ఎలా వుంటుంది?

మరో ఆలోచన లేకుండా ఆ బొమ్మని రెండు చేతుల్తో ఎత్తాడు. బయో క్రియేటర్ దగ్గరకి తీసుకెళ్ళాడు.

అతనికి చటుక్కున ఓ అనుమానం వచ్చింది.

తను సృష్టించబోయే ఈ అమ్మాయి ఎలా వుంటుంది ? తనపట్ల ఎలా ప్రవర్తిస్తుంది?

అనురాగంతో తనని పెనవేసుకుంటుందా ? లేక దగ్గరికి వెళ్ళగానే చెంప వాచిపోయేలా లాగి ఒకటిచ్చుకుంటుందా? లేక మీకు కావలసింది నా శరీరమే కాని-మనసు కాదు. మీరు మగవాళ్ళు సర్వస్వతంత్రులు. రండి మీ కోరిక తీర్చుకోండి" అంటూ సినిమా హీరోయిన్లా డైలాగ్ చెప్తుందా? ఒకవేళ కొంపతీసి "ఇతను నన్ను రేప్ చేస్తున్నాడు"అంటూ గట్టిగా అరుస్తూ లాబ్ బయటికి పరుగెత్తే? అమ్మో తన పరువేమవుతుంది!

తెలిసిన అమ్మాయి మనసు ఎలా ఉంటుందో చెప్పడమే కష్టం. అలాంటిది సడన్‌గా ఓ యంత్రం లోంచి ఊడిపడే అమ్మాయి ఎలా ప్రవర్తిస్తుందో ఊహించడం ఎలా ? సరే. ఆ అమ్మాయి ప్రవర్తన తన చేతిలో ఉంది. ఆ అమ్మాయిలో తనకి కావలసిన జెనెటిక్ లక్షణాల్ని ప్రవేశపెడ్తాడు. అలాంటప్పుడు ఆ అమ్మాయి అనురాగవతే అవుతుంది కాని పెంకిపిల్ల ఎందుకవుతుంది ?

ఒకవేళ తన ప్రయోగం ఫెయిలయితే???

ప్రతి సైంటిస్టుకి ఎదురయ్యే సమస్య అదే.

అతను క్షణం ఆలోచించాడు. ప్రయోగం విఫలమయ్యే అవకాశం లేదు. శాస్త్రరీత్యా అది పకడ్బందీగా వుంది.

ధైర్యం చేసి ప్రయోగం ప్రారంభించాడు. ఆ బొమ్మని టెస్ట్ బెంచ్ మీద పడుకోబెట్టి బయోకాలిబ్రేటర్ని ఆ బొమ్మ

## కుక్కతోక

"సక్సెస్ గ్రాండ్ సక్సెస్- నా ఏడేళ్ళ కృషి ఫలించింది" అన్నాడు సైంటిస్టు పిచ్చేశ్వరరావ్.

"ఏంటి క్యాన్సర్‌కుగాని మందు కనుక్కున్నారా" ఆనందంగా అడిగింది అతని భార్య.



"కాదు కుక్కతోకకు డబ్బా కట్టినాగాని అది ఎందుకు వొంకరగా వుంటుందో కనుక్కున్నాను" నింపాదిగా చెప్పాడు సైంటిస్టు పిచ్చేశ్వరరావ్.

— యం. మహేష్ సాయికుమార్. వనపర్తి

చుట్టూ తిప్పడం మొదలెట్టాడు

రాత్రి ఒంటి గంట.

ప్రాణం పొయ్యడం అయిపోయింది.

మీట నొక్కాడు.

మూస యంత్రంలోంచి బయట కొచ్చింది.

దాంట్లో వున్నది చిన్నారి పొన్నారి పాప కాదు. యవ్వన శోభతో మిసమిస లాడుతున్న పసిడి వెన్నెల పడుచుపిల్ల.

మెరిసే ఆ నునుపైన ఒంటిని. ఆ ఒంపు సొంపుల్ని చూసి అలా నోరు తెరుచుకుని వుండిపోయాడతను. అతని చూపులు ఆ శరీరంమీద అలా నిలిచిపోయాయి. పయసులోవున్న అమ్మాయిని నగ్నంగా చూడ్డం అతనికి అదే మొదటిసారి. గుటకలు మింగుతూ నఖశిఖపర్యంతం ఆ మెశరీరాన్ని పదే పదే చూస్తున్నాడు. చూపులు ఎక్కడి కక్కడ నిలిచిపోవాలనే అనుకుంటున్నాయి-కాని మరో ఒంపు. మరో మెరుపు ఇంకా ఆకర్షణీయంగా ఉండడంతో దాని వైపు మరలిపోతున్నాయి.

ఆమె నిద్రలోంచి లేచినట్టు లేచింది. తన శరీరంమీద ఎక్కడా నూలు పోగు లేనట్టు అనిపించడంతో శరీరాన్ని తడిమి చూసుకుంది. ఎదురుగా ఒక మొగాడు తనని కన్నార్పకుండా చూస్తూండడాన్ని చూసి కెవ్వున అరిచి బోర్లా పడుకుంది. ఆమె తన జీవితంలో మొట్టమొదటిసారి చూసిన మొగాడు అతనే.

అతని ఎదురుగా తను ఇలా......

ఆమె కుంచించుకుపోయింది.

అతను ఆమె దగ్గరకెళ్ళాడు.

"బట్టలు బట్టలు" ఆమె సిగ్గుతో చచ్చిపోతోంది.

అతను వినిపించుకోలేదు. ముందుకు వంగాడు. ఆమె గుండ్రని భుజాల్ని ముద్దెట్టుకున్నాడు. ఆ తర్వాత మెడ.

"ఏమిటీ అన్యాయం" ఆమె గునుస్తూ మూసలో దూరిపోతోంది.

అతను ఆమెను మూసలోంచి పైకెత్త బోయాడు.

"లైటు" అందామె.


అంతే. అతను నవ్వుతూ లేచాడు.

క్షణంలో లైట్ ఆరిపోయింది.

అలా ఎంతసేపు గడిచిందో అతనికి తెలియదు. మెలకువ వచ్చాక అంతా కలలా అనిపించింది. తనలో తను నవ్వుకుని

సూపర్ స్టార్

ఓ రోజు నూతన నటుడు సచిన్, సంజీవ్ కుమార్‌ని ఇలా అడిగాడు: "సార్ నేను కూడా మీలాగే "సూపర్‌స్టార్" కావాలంటే ఏం చేయాలి".



"ఓ లేడీ సూపర్‌స్టార్‌ను పెళ్ళి చేసుకో" తపీమని సంజీవ్‌కుమార్ సమాధానమిచ్చాడు.

—జాకిర్ హుస్సేన్, దోర్నకల్

సౌందర్య లహరి
(శ్రీ జగద్గురు శంకర భగవత్పాదుల విరచితము)
శ్రీ చదలువాడ జయరామశాస్త్రి గారి ఆంధ్రటీకా తాత్పర్య విశేషవ్యాఖ్య, ఆయా శ్లోకముల వెంట యంత్రములు వాని పూజాదిక ప్రక్రియలు, భావనోపనిషత్తు, దానికి వివరణము, దేవిస్తోత్ర పంచకములును, భూమికలో దేవ్యుపాసనా ప్రాముఖ్యము, మంత్ర యంత్ర రహస్యములు పూర్వపక్ష సిద్ధాంతాద్యనేక విషయములు, భారతీయ సంస్కృతి, విజ్ఞానం, శ్రీ శంకరాచార్యుల చరిత్రతోను ప్రకటితము. శ్రీ బాపుగారి త్రివర్ణ ముఖచిత్రముతో ప్లాస్టిక్ కవరుతో వెల రు. 45.00
M.O. ద్వారా 40.00 రూ.. పంపిన వారికి మిగిలిన 5.00 రూ.లకే వి.పి.పి. ద్వారా పంపగలము
ప్రతులకు: శ్రీ అరుణా బుక్ హౌస్ * 103, నారాయణముదలి వీధి మద్రాసు-600 079


పెళ్ళిళ్ళ వేడుకల్లో
వనితాలోకానికి వినూత్న కానుకలు!
రకరకాల కంచిపట్టు మరియు ఫ్యాన్సీ చీరెలకు
పెట్టింది పేరు......
బనారస్ శారీ హౌస్ PHONE: 6139
J.D. హాస్పిటల్ రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2.

పక్కకి తిరిగి చూశాడు.

ఆశ్చర్యం!

పక్కన అమ్మాయి అలసిపోయి నిద్ర పోతోంది.

అజంతా శిల్పంలావున్న ఆమె శరీరాన్ని అతను కన్నార్పకుండా చూశాడు. షోకేస్ లోని బొమ్మకి కట్టిన చీరెసు ఆమె మీద కప్పి లేచి కూర్చున్నాడు.

ఎదురుగా ఉన్న కంప్యూటర్ పరికరాలు అతన్ని వెక్కిరిస్తున్నట్లుగా అనిపించింది.

టెస్ట్‌బెడ్ మీద షోకేసులోని బొమ్మ నిర్జీవంగా ఉంది. తన ఆకృతి ఆధారంగా ఇంకో అమ్మాయిని సృష్టించి, ఆ అమ్మాయిని ఈ సైంటిస్ట్ అనుభవించాడని- అంటే పరోక్షంగా తనని రేప్ చేశాడని ఆ బొమ్మకి తెలియదు.

శరీరంలో వేడి చల్లారగానే అతనికి కర్తవ్యం గుర్తొచ్చింది. తన రెండో ప్రయోగం కూడా విజయవంతంగా ముగిసింది. ఇప్పుడు ఈ అమ్మాయిని మళ్ళీ రసాయనాలు, ధాతువులుగా మార్చెయ్యాలి. అంత అందమైన శరీరం, అది తనకి అందించిన అనుభవం తల్చుకోగానే అతనికి ఆ పని చెయ్యాలనిపించలేదు. ఆ అమ్మాయిని తనతో శాశ్వతంగా ఉంచేసుకోవాలనిపించింది.

ఆ అమ్మాయిని శాశ్వతంగా తనతో వుంచేసుకుంటే ఈ ఆనందం వుంటుందా? అది రొటీన్‌గా, స్టీరియో టైప్‌గా వుండదూ? ఇలాగే కావలసినప్పుడల్లా సృష్టించుకుని, అవసరం తీరగానే మాయం చేస్తే సరిపోదూ. వెచ్చకెక్కకుండా, గుట్టు చప్పుడు కాకుండా. ఏ సమస్యా లేకుండా అనుభవాన్ని రుచి చూడచ్చు. అతను నిర్ణయానికొచ్చాడు.

డిస్ అసెంబ్లేటర్ ఎలక్ట్రోడ్‌ని ఆమెకి తాకించాడు. ఆమెకి వెంటనే స్పృహ తప్పింది ఆమెని ఎత్తి మూసలో పడుకో పెట్టాడు. మీట నొక్కాడు.

మూస యంత్రం లోపలికి వెళ్ళి

## ఎర్రమంచు

హేమంతంలో యుద్ధం ప్రజ్వరిల్లగా
మరణించిన కామ్రేడ్‌ని
ఖననం చేశాం మంచులో

గుట్టబడిన మంచే సమాధిగా
రూపొందింది

చుట్టూరా నెత్తురు మరకలు చిందినై

మంచూ నెత్తురూ కౌగలించుకున్న
కాంతిలో అవతరించిందొక
ఇంద్రధనుష్పుష్పం

ఎండలో కరిగింది పుష్పం
ఒక బీజాన్ని నేలకు రాల్చి.


—ఎస్. ఆర్. తపస్వి

(చైనా కవి లూ-లీ గీతానికి అనువాదం)

పోయింది.

అరగంటలో ఆ శరీరం ధాతువులు, రసాయనాలుగా విడగొట్టబడింది. అవి తమ తమ జాడీల్లోకి పోయాయి. వేదవ్యాస్ ఆరాటం తీరింది. అతను ఆలోచనలో పడ్డాడు. తను ముసలివాడై పోతున్నాడు. పూర్తిగా ముసలి వాడై పోయేలోగా జీవితాన్ని అనుభవించాలన్న కోరిక కలుగుతోంది. అందులో ఈ అనుభవాన్ని చవిచూసిన తర్వాత జీవితంలో తను ఇంతవరకు ఏం పోగొట్టుకున్నాడో తెలిసొచ్చింది. తనూ జీవితాన్ని అనుభవించాలి. అయితే మరి పరిశోధనలు పేరు ప్రఖ్యాతులు, కీర్తి ప్రతిష్టలు ఎలా వస్తాయి?

అతను ఆలోచించాడు. ఒక అయిడియా వచ్చింది.



తనకన్నా తెలివైన వేదవ్యాస్‌ని సృష్టించి అతనితో పరిశోధనలు చేయిస్తే....!

ప్రపంచానికి మంచీ జరుగుతుంది. తనకి పేరూ వస్తుంది.

అతను నిర్ణయం తీసుకున్నాడు.

బట్టలు తీసేసి నగ్నంగా టెస్ట్ బెడ్ మీద పడుకున్నాడు. స్కానర్‌ని ఆన్ చేసి బయో కాలిబ్రేటర్ని తన ఒంటి చుట్టూ తిప్పుకోడం ప్రారంభించాడు.

అడ్జస్టుమెంట్స్ అయిపోయాయి. ప్రాణప్రతిష్ట జరిగింది. నకిలీ వేదవ్యాస్ కోసం ఉత్కంఠతో ఎదురుచూస్తున్నాడు అసలు వేదవ్యాస్.

బయోక్రియేటర్ తలుపు తెరుచుకుంది.

మూస బయటికొచ్చింది. దాంట్లో వున్న తన ప్రతిరూపం లాంటి మరో వేదవ్యాస్‌ని చూసిన అతని గుండె వేగంగా కొట్టుకో సాగింది.

"ఆఁ ఊహ్" అంటూ గట్టిగా ఆవులిస్తూ లేచాడు నకిలీ వేదవ్యాస్. లేస్తూనే రివ్వున గది చుట్టూ పరుగెత్తి రెండు గెంతులు గెంతి తలుపుదగ్గర నించున్నాడు.

అంత వుత్సాహంగా లేచిన అతన్ని చూడగానే వేదవ్యాస్‌కి భయంవేసింది. తను నగ్నంగా వున్నానని, తన ఎదురుగా మరో మనిషి నించున్నాడన్న భావన కలగ్గానే కుంచించుకుపోయాడు. చటుక్కున బట్టలు తీసుకోబోయాడు.

చిత్రం అక్కడ తన బట్టలు లేవు. అవమానం. సిగ్గుతో బట్టలకోసం నలువైపులా చూశాడు. ఓ గుడ్డ పీలిక, కనీసం ఓ పేపరో, కేలండరో వున్నా దాని సాయంతో మానాన్ని కాపాడుకోవాలనుకున్నాడు. సిగ్గుతో వెనక్కి తిరిగి నించున్నాడు. అవి ఎక్కడా కనిపించకపోవడంతో తలతిప్పి అతని వంక చూశాడు. ఎదురుగా వున్న తన డూప్లికేటు దర్జాగా తన బట్టలు వేసుకున్నాడు. వేదవ్యాస్‌ని చూసి వెకిలిగా నవ్వాడు.

వేదవ్యాస్‌కి ఒళ్ళు మండింది.

"ఎవరు నువ్వు" కోపంగా అరిచాడు.

మళ్ళా అదే నవ్వు. ఆ నవ్వులో ఏం గర్వం! తన బట్టలు వేసుకుని దర్జాగా ఎలా వున్నాడో- రోగ్.

"నా బట్టలు ఎందుకు వేసుకున్నావు" అడిగాడు వేదవ్యాస్.

"ఇంకెవరివి వేసుకోవాలి" ధీమాగా అడిగాడతను.

"నేను ఇచ్చేంతవరకు ఆగలేవా?"

"నేను వచ్చేసరికి అన్నీ సిద్ధంగా ఉంచాలని తెలియదా?" నిలదీసి అడిగాడు అతడు.

"నన్ను పెంచే స్తోమత లేనప్పుడు. నన్నెందుకు కన్నావు" అని ఓ కొడుకు తండ్రిని నిలదీసి అడిగినట్టుగా వుందది.

'వీడు లాభంలేదు. నాకన్నా తెలివైన వాణ్ణి సృష్టించడం నేను చేసిన గొప్ప పొరపాటు. వీడు ఇప్పుడే ఇలా వుంటే ఇక నా మాట ఏం వింటాడు. నాకేం వుపయోగపడ్తాడు? వీడ్ని వెంటనే ముక్కలు ముక్కలు చెయ్యాలి" వేదవ్యాస్ నిర్ణయించుకున్నాడు. డిస్ అసెంబ్లేటర్ ఎలక్ట్రోడ్ కోసం టేబిల్ మీద చెయ్యి పెట్టాడు.

చిత్రం. అది అక్కడ లేదు!

"దేనికోసం వెతుకుతున్నావు మైడియర్ ఫ్రెండ్" అడిగాడు డూప్లికేట్.

"నీకెందుకు" కోపంగా అన్నాడు వేదవ్యాస్.

"అది నా దగ్గర వుంది కాబట్టి."

వేదవ్యాస్ చివ్వున తల ఎత్తి చూశాడు. ఆ ఎలక్ట్రోడ్ డూప్లికేట్ చేతిలో వుంది. అంటే. అతను తనని....

వేదవ్యాస్‌కి భయం వేసింది. ముచ్చెమటలు పోశాయి.

"యూ సెల్ఫిష్ డెవిల్" పిడికిలి బిగించి గట్టిగా అరిచాడు వేదవ్యాస్.

"నే నెవర్ని— నీలోని మనిషిని. నీకన్నా తెలివైనవాణ్ణి" నకిలీ వేదవ్యాస్ గర్వంగా నవ్వుతున్నాడు.

"అయితే నువ్వు నన్ను...." వేదవ్యాస్ వణికిపోతున్నాడు.

"అవును. నీకన్న తెలివైన వేదవ్యాస్ ప్రపంచంలోకి వచ్చినప్పుడు ఇంకా నువ్వెందుకు? ఇకనుంచి నీ భోగభాగ్యాలు నావి. నీ పేరు ప్రఖ్యాతులు నావి. నీ కీర్తి ప్రతిష్టలు నావి. నేను నీకన్నా గొప్ప పరిశోధనలు చేస్తాను. ఇవన్నీ కావాలంటే ముందు నీ అడ్డు తొలగాలి...."

అతను ముందుకు వచ్చాడు. అతని చేతిలో ఎలక్ట్రోడ్ ఉంది.

"వద్దు" వేదవ్యాస్ భయంగా అరుస్తున్నాడు. అతను మరో అడుగు ముందుకి వేశాడు.

"నాటి మనిషిని చంపేస్తావా" వేదవ్యాస్ దీనంగా అడిగాడు. అతను నవ్వాడు.

"ఇంతవరకు మనిషి మరోమనిషిని చంపడానికి ఎందుకు సందేహిస్తున్నాడో తెలుసా? తను చంపిన మనిషిని తిరిగి సృష్టించలేడు కనుక. అదే మనిషిని పోలిన మనిషిని. ఓ మనిషి సృష్టించగలిగిన రోజు మనిషి మరో మనిషిని చంపడానికి ఎంతమాత్రం సందేహించడు. ఒక సిగరెట్‌ని కాల్చినంత తేలిగ్గా మనిషిని చంపేస్తాడు. తెలిసిందా" అతను నవ్వుతూ మరో అడుగు ముందుకేశాడు.

తనకన్నా తెలివైన వేదవ్యాస్‌ని సృష్టించాలనుకుని ఎంత పొరపాటు చేశాడు? తను ఎప్పుడూ తనలోని సైంటిస్టు గురించే ఆలోచించాడు కాని. తనలో స్వార్థపరుడైన మనిషి వున్నాడన్న సంగతి మరిచిపోయాడు.

తనేం చేశాడు?

ఎందరో శాస్త్రవేత్తలతో పనిచేయించుకుని ఆఖరి క్షణంలో వాళ్ళని పక్కకి నెట్టి పేరు ప్రఖ్యాతుల్ని కైవసం చేసుకునేవాడు. వీడ్ని సృష్టించేటప్పుడు తనకన్నా గొప్ప సైంటిస్ట్ వస్తాడని. అతని ప్రయోగాల సారాంశాన్ని తను వాడుకోవచ్చునని అనుకున్నాడు. కాని తనకన్నా స్వార్థపరుడైన సైంటిస్టు వస్తాడని అనుకోలేదు. అలా అనుకునే ఉంటే తనకన్నా తెలివి తక్కువ వేదవ్యాస్‌నే సృష్టించి ఉండేవాడు. బయటకి కనిపించే మనిషి వేరు-లోపలి మనిషి వేరు. మనిషిలోని మనిషిని అంచనా వెయ్యడం కష్టం. అసలు చాలామంది మనుషులు తమలోని మనిషిని తెలుసుకోలేరు.

జరగబోయేది ఊహించుకోగానే వేదవ్యాస్ పై ప్రాణాలు పైకెగిరిపోయాయి. తను కూడా ధాతువులు. రసాయనాలుగా మారి జాడీల్లోకి ఎత్తబడతాడా? మైగాడ్! వేదవ్యాస్ పిడికిలి ముడుచుకుంది. ఎక్కడలేని మొండి ధైర్యం ముంచుకొచ్చింది. తలుపులన్నీ వేసి కొడితే పిల్లి కూడా పులిలా మారుతుంది.

వేదవ్యాస్‌లో తెగింపు చోటు చేసుకుంది. అతను తన నగ్నత్వం గురించి మరిచిపోయాడు. ప్రత్యర్థి తనకన్నా తెలివైనవాడన్న విషయాన్ని కూడా పట్టించుకోలేదు. ప్రాణరక్షణకు అది ముఖ్యం.

అతను ఎగిరి ఆ డూప్లికేట్ చెయ్యి పట్టుకున్నాడు. ఆ చేతిలో వున్న ఎలక్ట్రోడ్ కోసం ఇద్దరూ పెనుగులాడుతున్నారు.

ఇంతలో కరెంట్ పోయింది. ఒక్కసారి లాబ్ చీకటి గుయ్యారమైంది.

"యు రోగ్."

"యు డెవిల్."

ఏ గొంతు ఎవరిదో ఎవరూ చెప్పలేరు. రెండు గొంతులు నూటికి నూరుపాళ్ళు ఒకలాగే ఉన్నాయి.

* * *

అరగంట గడిచింది.

లాబ్‌లో కరెంట్ వచ్చింది. ఒక్కసారి లైట్లు వెలిగాయి.

లాబ్ నెంబర్ ఎనిమిది తలుపు తెరుచుకుంది.

వేదవ్యాస్ బయటకొచ్చాడు.

అక్కడికి వచ్చిన సెక్యూరిటీ గార్డ్ అతన్ని చూసి సెల్యూట్ చేశాడు. అతను తల పంకించి తాళం చెవులిచ్చి కారు దగ్గర కెళ్ళాడు.

సెక్యూరిటీ గార్డ్ లాబ్‌లోకి వెళ్ళాడు. అక్కడ అన్నీ క్రమంగా వుండడం చూసి తలుపు తాళం వేసి కారుదగ్గర కొచ్చి తాళం చెవి ఇచ్చాడు.

కారు స్టార్టయింది. వేదవ్యాస్ ఇల్లు చేరుకుంది.

ఉదయం ఎనిమిది గంటలకి లాబ్ డైరెక్టర్ ఇంట్లో ఫోన్ మ్రోగింది.

"వేదవ్యాస్ స్పీకింగ్. సార్ నిన్న నా ప్రయోగ ఫలితాలు బయట ప్రపంచానికి తెలియచేస్తే నోబెల్ ప్రైజ్ గ్యారంటీ. మన లాబ్‌కి. మీకు ఎంతో ఖ్యాతి వస్తుంది...." అతను చెప్పుకుపోతున్నాడు.

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్ వేదవ్యాస్. కీపిటప్..."


డైరెక్టర్ పొగుడుతున్నాడు.

ఆ పొగడ్తలు అందుకుంటున్నది నిజమైన వేదవ్యాసా లేక నకిలీ వేదవ్యాసా అన్నది అతనికే తప్ప మరెవరికీ తెలియదు.

●

## ప్రేమ ప్రపంచం

ఒక ఆసామి గేదె పోయింది. దానిని వెతకటానికి ఓ ఎత్తయిన రాయిమీద ఎక్కి అటు–ఇటు చూడసాగాడు. అంతలో ఆ రాయి వద్దకి ధర్మేంద్ర, హేమమాలిని వచ్చారు. హేమమాలిని ధర్మేంద్రపై చేతులు వేస్తూ వేస్తూ ధర్మేంద్ర కన్నుల లోనికి చూస్తూ "ప్రియా నీ కళ్ళలో



ప్రపంచం కనిపిస్తూంది" అని అన్నది. పైన ఆందోళనగా వున్న ఆసామి "అమ్మ తల్లీ– నాగేదె ఎక్కడున్నదో కాస్త చెప్పమ్మా" అని అన్నాడు.

—జాకిర్ హుస్సేన్, దోర్నకల్